


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 01- 05 - 2025

4 పేజీలు




# ఇంచార్జ్ మంత్రి చొరవతో తీరిన గిరిజనుల దాహార్తి







- మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో ఇంటింటికీ త్రాగునీరు సరఫరా చేస్తున్న అధికారులు
- పులిరాముడిగూడెంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆర్వో ప్లాంట్- మంత్రి మనోహర్ హామీ
- గంటల వ్యవధిలోనే తమ సమస్యలను పరిష్కరించిన అసలు, సిసలైన ప్రజాప్రతినిధులు కూటమి నాయకులని వేనోళ్ళ పొగుడుతున్న గిరిజనులు

ఏలూరు, ఏప్రిల్, 30 మనం బ్యూరో ఇటీవల జిల్లా పర్యటనలో భాగంగా రెండురోజులపాటు గిరిజన ప్రాంతాలలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్. తన పర్యటనలో భాగంగా ఈనెల 23వ తేదీన బుట్టాయిగూడెం మండలం పులిరాముడిగూడెం పర్యటించగా అక్కడి ప్రజలు తమకు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ వెంటనే ఆ ప్రాంత గిరిజనల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకోవాలని, అంతవరకూ ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని, ఐ.టి.డి. ఏ. ప్రాజెక్ట్ అధికారిని, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను మంత్రి మనోహర్ ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ముందుగా వెంటనే ఇంటింటికి రక్షిత త్రాగునీటిని ప్రతీరోజు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామ పంచాయతీ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు 2. 50 లక్షల రూపాయలు మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభించాలని మంత్రి మనోహర్ అధికారులను ఆదేశించారు. అంతేకాక గిరిజన ప్రాంతాలతో పాటు జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 971. 80 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో గ్రామ పంచాయతీలకు 15వ ఫైనాన్స్ కింద 501.43 లక్షలు, మండల ప్రజా పరిషత్తులకు 270.37 లక్షల నిధులు ఉన్నాయి. వాటి ద్వారా హ్యాండుపంపుల మరమ్మత్తులు, రక్షిత మంచినీటి పథకాల మరమ్మత్తులు కొనసాగుతున్నాయి. పోలవరం నియోజకవర్గ గిరిజన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు అందించేందుకు 15వ కమిషన్ గ్రాంట్ కింద 41.55 లక్షలు, అలాగే మండల ప్రజా పరిషత్ ఫైనాన్స్ నిధుల కింద 20 లక్షల రూపాయల నిధులుమంజూరయ్యాయి. గతంలో ఎంతోమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు వచ్చి తమ సమస్యలను తెలుసుకుని హామీలు ఇచ్చి వెళ్లడమే గాని, పరిష్కరించలేదని, ఇప్పుడు కూడా అలాగే అనుకున్నామని, కానీ ఇచ్చిన హామీని వెనువెంటనే అమలు చేసి, తమ గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే కాక, గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు లక్షలాది రూపాయలు మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అసలు,సిసలైన ప్రజాప్రతినిధి అని, వారికి తమ గ్రామ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామని పులిరాముడుగూడెం ప్రజలు తమ కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

## పాకాను అభినందించిన తోట కుటుంబం



ఉండి ఏప్రిల్ 30 (మనం న్యూస్ )రాజ్యసభ సభ్యునిగా నియమితులైన భారతీయ జనతాపార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకటసత్యనారాయణ ఏపీ నుండి రాజ్యసభ సభ్యునిగా నియమితులైన సందర్భంగా టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి వారి భర్త సత్యనారాయణ కుటుంబ సమేతంగా పాక వెంకట సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ నాగిడి తాతాజీ భీమవరం పట్టన టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలబత్తుల ఐజాక్ బాబు టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ కోళ్ల సీతారాం గోలగాని రమేష్ పూలూరి పూర్ణచంద్ర జోషి వీరమల్లు వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి దుర్గేష్ కు ఆల్ ది బెస్ట్ తెలిపిన చంద్రబాబునాయుడు



అమరావతి ఏప్రిల్ 30 మనం బ్యూరో పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. బుధవారం ఉండవల్లిలోని సీఎం నివాసానికి వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన వియత్నాం పర్యటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. వియత్నాం పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ బయలుదేరుతున్నానని తెలిపారు. మే 1 వ తేదీ నుండి మే 6వ తేదీ వరకు వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజుతో కలిసి తాను నిర్వర్తించనున్నాని వెల్లడించారు. ఇప్పటికే ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో ) జారీచేసిన ఆదేశాల ప్రతిని సీఎంకు చూపించారు. ఈ క్రమంలో పీఎంవో అప్పగించిన బాధ్యతలను దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచిస్తూ సీఎం చంద్రబాబునాయుడు మంత్రి దుర్గేష్ కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం రాజమహేంద్రవరం వెళ్లిన మంత్రి దుర్గేష్ మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా న్యూఢిల్లీ బయలుదేరారు.

## పేద ఆర్యవైశ్యులను ఆదుకోండి .

మంత్రి సవితకు విన్నవించుకున్న ఆర్యవైశ్య కొత్త వెంకటేశ్వరరావు.



జగ్గంపేట,/ విజయవాడ ఏప్రిల్ 30: మనంన్యూస్. ప్రభుత్వమందిస్తున్న ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల రుణాలను ఆర్యవైశ్యులలో ఉన్న పేదవారందరిని అర్హులుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని కొత్త వెంకటేశ్వర రావు కోరారు .గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత కు విన్నవించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రి ని కలిసిన అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో పేద ఆర్యవైశ్యులసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని మంత్రికి స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా పేద ఆర్యవైశ్యులందరూ వివిధ వ్యాపారాలు చేసుకునేలా అవకాశం కల్పించాలని కోరమని తెలియజేశారు.

## పాకా ను కలసిన మాజీ ఎమ్మెల్సీ అంగర



భీమవరం, ఏప్రిల్ 30,మనం బ్యూరో : మిత్రులు సోదరులు బీసీ నాయకులు పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యుడైన సందర్భంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ,ప్రభుత్వ మాజీ విప్ అంగర రామోహన్ ,మాజీ ఎంపీ తోట సీతా రామలక్ష్మి ,మెంటే. సారధి , బీసీ నాయకులు వేంద్ర వెంకట స్వామి , పామర్తి వెంకట రామయ్య, ఐజక్ బాబు, గూడవల్లి తాతయ్య, బీజేపీ నాయకులు జక్కంపూడి కుమార్ ..

# పిఎంఇజిపి కింద మంజూరైన యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి





ఏలూరు, ఏప్రిల్ 30, మనం బ్యూరో :సింగిల్ విండో పథకం ద్వారా 23 పరిశ్రమలకు అనుమతులు14 పరిశ్రమలకు రూ. 1. 25 కోట్ల ప్రోత్సాహకాలుఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు చొరవ చూపాలి..కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశంఏలూరు, ప్రధాన మంత్రి ఉపాధికల్పనా కార్యక్రమం కింద మంజూరైన యూనిట్లు స్థాపనపై దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో నిరుద్యోగ యవతకు పిఎంఇజిపి కింద మంజూరైన ఉపాధియూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ప్రోత్సహించే దిశగా జిల్లాలో కనీసం 30 స్వయం సహాయక గ్రూపులతో యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరులో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే భూమికి సంబంధించిన అంశాలు పూర్తయినందున తదుపరి విద్యుత్, ఎన్ఓసి విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ పరిదిలో డాల్ మిల్, జీడిగింజల పరిశ్రమ, చింతపండు, తదితర యూనిట్ల స్థాపనకు చొరవచూపాలని ఐటిడిఏ, సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలవరం నియోజకవర్గ పరిధిలో ఉధ్యానవన, వ్యవసాయ రంగాల విస్తరణపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూమి అవసరత కలిగిన పారిశ్రామిక వేత్తలు ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను అవగాహన పరిచే కరపత్రాలను ముద్రించాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిఎం విశ్వకర్మపధకం కు సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి స్థానిక పోర్టల్ లో కూడా వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో సింగిల్ విండో కింద ధరఖాస్తు చేసుకున్న 33 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో 23 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. మిగిలిన 10 ధరఖాస్తులకు సంబంధించి లీగల్ అండ్ మెట్రాలజీ, ఫైర్ సర్వీసెస్, కాలుష్యనియంత్రణా మండలి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 14 పరిశ్రమలకు 1.25 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది. జిల్లాలోని గుర్తించిన 51 పరిశ్రమలను డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ తో కూడిన బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిందని వాటిలో 47 పరిశ్రమలు పనిచేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీ సమయంలో గుర్తించిన లోపాలను సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలకు తెలియజేసి లోపాలు సవరించిన అనంతరం వాటినుంచి నివేదికలను పొందడం జరిగిందన్నారు. జిల్లాలో ఓఎన్ డిసి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనలో భాగంగా ప్రతి మండలంలో ఆ మండలంలో అనువైన ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు స్థాపనకు సంబంధించి మే 15వతేదీ నాటికి యూనిట్ల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి. శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు , నాబార్డు డిడిఎం టి. అనీల్ కాంత్, ఐటిడిఏ పివో రాములునాయక్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు , జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎన్. జితేంద్ర, డిపివో కె. అనురాధ, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అమరావతి నిర్మాణం తెలుగుజాతికి గర్వకారణం

**రాష్ట్రంలో విధ్వంసానికి గురైన రాజధానిని పునర్ నిర్మించడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

కొత్తపేట ఏప్రిల్ 30 మనం న్యూస్. అమరావతి నిర్మాణం తెలుగుజాతికి గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.65 వేల కోట్లతో 217 స్క్వేర్ కిలోమీటర్లతో 80,352 స్క్వేర్ కి.మీ విస్తీర్ణంలో రాజధాని అమరావతి నిర్మాణం, అమరావతి ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందన్నారు. విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48,012.67 కోట్ల వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతకు అమరావతి నిర్మాణం గీటురాయన్నారు.

మనం

గురువారం 01 - 05 - 2025

## గొల్లప్రోలునగరపంచాయతీసమావేశం లో. కౌన్సిల్ సభ్యులఆగ్రహం





గొల్లప్రోలు ఏప్రిల్30. మనం న్యూస్. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల పైన.త్రాగునీటి సమస్యపై ఏప్రిల్ 30వ. తారీకున బుధవారం వైయస్సార్ పార్టీ చైర్ పర్సన్ గండేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించిన గొల్లప్రోలు నగర పంచాయి తీ సాధారణ సమావేశంలో ఆ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు గంట అప్పలస్వామి ఇరుగుల యేసు గంధం నాగేశ్వరరావు మొగలి దొరబాబు నగర పంచాయతీ ఏఈ ప్రభాకర్ రావు పనితీరుపై నిలదీశారు అలాగే తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ గుళ సుబ్బయ్య కౌన్సిలర్ అప్పలస్వామి పట్టణంలో అనుమతులు లేని. లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయని ఆరా తీశారు గడచిన3, నెలల వ్యవధి లో నగర పంచాయతీ సమావేశాల నుంచి టిపిఓ దీప్తిని గట్టిగా ప్రశ్నిస్తూనే ఉన్నాము ఏ ఒక్క అక్రమ లేఔట్ పైన నగర పంచాయతీ అధికారులు సమాధానం చెప్పిన దాఖలాలు కనిపించలేదని వైయస్సార్ టిడిపి పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు అధికారులు తీరుపై మండిపడ్డారు అలాగే వైస్ చైర్ పర్సన్ తెడ్లపు అఖిల్య రాణి వీధిలైట్లు వెలగడం లేదని అలాగే నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉందని అధికారులను నిలదీశారు దీనిపై ఏఈ ప్రభాకరరావును వీధిలైట్లుకొత్తవి150 లైట్లు తెప్పిస్తున్నామని అన్నారు వాటికి కాబోయే ఖర్చు5 లక్షలు అవుతుందని సమావేశంలో ఏఈ ప్రభాకర్ రావు వివరించారు దీనిపై అధికార ప్రతిపక్ష పార్టీల కౌన్సిల్ సభ్యులు ఏఈ ప్రభాకర్ రావు వివరణ పై ఆగ్రహం వ్యక్తం చేశారు 3 నెలలకు ఒక్కసారి లైట్లు మార్చు కి5 లక్షలు ఖర్చు చెప్పడం ఏమిటి అన్నారు గతంలో ఎల్ఇడి లైట్ 150 రూపాయలు అవుతుంది అని తెలిపారుగా అని ఏఈ ప్రభాకరరావును నిలదీశారు దీనిపై 17వ వార్డు కౌన్సిలర్ చైర్మన్ భర్త సన్నాయి నొక్కులు నొక్కుతూ ఒక్కొక్క ఎల్ఈడి లైటుకి 1960 రూపాయలు ఖరఅవుతుందనిసభ్యులకు తెలియపరిచా రు దీనిపై 17 మంది కౌన్సిల్ సభ్యులు అసహనంవ్యక్తం చేస్తూ.సమావేశం ముగింపు అనంతరం ఎవరికి వారు వెళ్ళిపోయారు. ఏదేమైనా గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారుల తీరు పై కౌన్సిల్ సభ్యులుఆగ్రహం వ్యక్తపరుస్తున్న ట్లు.తెలుస్తుంది

## అమరావతి పండుగ ప్రజలందరిది:మాజీ మంత్రి జవహర్,ఎమ్మెల్యే వెనిగండ్ల





గుడివాడ, ఏప్రిల్ 30, మనం ప్రతినిధి : ప్రధాని మోడీ బహిరంగ సభ విజయవంతానికై.... నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశంపార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన...మాజీ మంత్రి జవహర్,ఎమ్మెల్యే రాముప్రెస్మీట్లో పర్యటన వివరాలు వెల్లడించిన జవహర్, ఎమ్మెల్యే రాము. కూటమి శ్రేణులు, ప్రజలు వేడుకల్లో సంతోషంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేసాం....మాజీమంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కామెంట్స్అమరావతి గ్రహణం విడి..... రెండవ తేదీన పనులు పునర్ ప్రారంభం కావడం సంతోషకరం.టిడిపికు అమరావతిపై ఉన్న ప్రేమ అందరికీ తెలుసు.దుర్మార్గుడు గుడివాడ మాజీ ఎమ్మెల్యే అమరావతిని స్మశానంతో పోల్చడం దారుణం.సీఎం చంద్రబాబు కృషితో అమరావతి ఎకనమిక్ సోర్స్ గా అభివృద్ధి చెందుతుంది.పక్కా ప్రణాళికతో.... అమరావతిలో నిర్మాణాలు జరుగుతున్నాయి.అమరావతి అభివృద్ధిలో రాష్ట్ర ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అమరావతి పనుల పునర్ ప్రారంభ పండుగలో ప్రజలందరూ పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం.గుడివాడ నియోజకవర్గం నుండి కార్యక్రమంలో పాల్గొనేందుకు స్వచ్చందంగా ప్రజలు ముందుకు రావడం సంతోషకరం. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్మే రెండవ తేదీన దేశ ప్రధాని మోడీ అమరావతి పనులను పునర్ ప్రారంభించడం ప్రజలందరికీ సంతోషకరం.మనమందరం గర్వించదగ్గ రాజధాని నిర్మాణానికి చంద్రబాబు వేసిన ప్రణాళికలను గత ప్రభుత్వం సర్వ నాశనం చేసింది.గుడివాడ మాజీ ఎమ్మెల్యే చెప్పినట్లు... చేతకాని పాలనతో అమరావతిని స్మశానంలా మార్చారు.ప్రజల ఆకాంక్షలకు రాజధానిగా అమరావతికి కూటమి ప్రభుత్వం ప్రభుత్వం చట్టబద్ధత తీసుకొచ్చింది.మోడీ వచ్చి పనులు ప్రారంభిస్తుండటం కూటమి ప్రభుత్వంతో పాటు ప్రజల్లో కూడా ఉత్సాహం వచ్చింది.ఎండల దృష్ట్యా గుడివాడ నుండి వేడుకల్లో పాల్గొనే ప్రతిఒక్కరిని జాగ్రత్తగా ఇంటికి చేర్చేలా....ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశాం.గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా 170బస్సులు కేటాయించారు...ప్రజలు మరియు కూటమి శ్రేణుల ఉత్సాహంతో మండలాల వారిగా ప్రత్యేకంగా కార్లు, ఇతర రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసాం. వందలాది బైక్ లతో యువత ర్యాలీగా తరలి వెళ్తారు.ఈ సమావేశంలో గుడివాడ టిడిపి పరిశీలీకురాలునుకలమ్మ యాదవ్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్,చాట్రగడ్డ రవి, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు విరాళాల వెల్లువలి



స్వామి వారికి 46 గ్రాముల బంగారం, కేజీన్నర వెండి పళ్లెం అందజేసిన దాతలు.





ఆత్రేయపురం ఏప్రిల్ 30 మనం న్యూస్. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం పలువురు భక్తులు నగదు,బంగారు, వెండి ఆభరణాలు రూపంలో సమర్పించారు. విశాఖపట్నానికి చెందిన శ్రీ వెంకట కృష్ణ అన్నమాచార్యులు సంస్థల సభ్యులు 46 గ్రాముల బంగారు మంగళ సూత్రాలు, ఒక కేజీన్నర వెండి పళ్లెం శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, స్వామి వారికి సమర్పించారు. అలాగే ఒక భక్తురాలు స్వామి వారికి నిలువుదోపిడీ సమర్పించుకొన్నారు. సీతానగరం మండలం వెదుళ్లపల్లికి చెందిన కొత్తపల్లి దొరబాబు, సుధారాణి దంపతులు, రమేష్ చంద్ర కుటుంబ సభ్యులు ఆలయం వద్ద చేపట్టిన వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి 100700/- రూపాయలు విరాళాలు అందజేశారు. దాతలకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు ఆధ్వర్యంలో వారికి దేవస్థానం అర్చకులు స్వామివారి దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# రెండు సంవత్సరాల తరువాత తల్లి చెంతకి చేరిన బాలుడు



గాంధీనగర్ ఏప్రిల్ 30 మనం న్యూస్ : 2023 జులై 3న పెద్దకాలేపల్లిలో ఈగ దుర్గ అలియాస్ బుజ్జిబాబు అనే బాలుడిని రెస్క్యూ చేసి బాలల సంక్షేమ కమిటీలో ప్రొడ్యూస్ చేయటం జరిగిందని, తాత్కాలిక వసతి కొరకు నవజీవన్ బాల భవన్ ఓపెన్ షెల్టర్ లో బాలల సంక్షేమ కమిటీ వారు ఉంచటం జరిగిందని మహిళా సంరక్షక అధికారి (యంఎస్కె) భానుప్రియ తెలిపారు. బాలుడికి కౌన్సిలింగ్ అందించినపుడు తనది పెద్దకాలేపల్లి అని ఇంకా ఏ వివరాలు తెలియవని చెప్పటం జరిగింది. ఈ బాబుని పలుమార్లు తన కుటుంబం గురించి అడిగినప్పుడు అమ్మ ఎక్కడ ఉందొ తెలియదని తెలపటంతో నవజీవన్ ఫీల్డ్ స్టాఫ్ అయినా మమతా ఈ బాబుని తీసుకొని పెద్దకాలేపల్లి వెళ్లి బాబు కు సంబంధించిన ఏరియాస్ లో ఈ బాబు యొక్క తల్లిదండ్రులని వెతకటం జరిగింది కానీ వాళ్ళు వివరాలు తెలియలేదు. తిరిగి మరల బాలల సంక్షేమ కమిటీలో బాబుని హాజరు పరచగా, బాబు యొక్క భవిషత్ నిమిత్తం చిగురు చిల్డ్రన్ హోమ్ కి బదిలీ చేశారు. చిగురు చిల్డ్రన్ హోమ్ లో కొన్ని రోజుల తరువాత బాలల సంక్షేమ కమిటీ ఆర్డర్ తో దీపనివాస్ చిల్డ్రన్ హోమ్ కి పంపారు. కొన్ని రోజుల తరువాత ఈ బాబు స్కూల్ వెళ్లకపోవటంతో నవజీవన్ బలభవన్ బాలల హోమ్ కౌన్సిలర్ ప్రసన్న కుమారి స్టెప్ బై స్టెప్ కౌన్సిలింగ్ అందిస్తూ ఉండగా దుర్గకు ఇంటికి వెళ్లి వాళ్ళ తల్లిదండ్రులతో కలిసి ఉండాలని, వాళ్ళ ఊరిలో చదువుకోవాలని ఉందని తెలిపాడు. పెద్దకాలేపల్లిలో ఉన్న మాస్టర్ సమాచారం ప్రకారం 2025 ఏప్రిల్ 29న మరల నవజీవన్ ఫీల్డ్ స్టాఫ్ మమతా ఈ బాబుని తీసుకొని పెద్దకాలేపల్లి ఎంక్వయిరీ చేయగా దుర్గ వాళ్ళ అమ్మ , అన్నయ్య, ఇద్దరు చెల్లెల్ల ఆచూకి తెలిసింది. వాళ్ళ అమ్మతో మాట్లాడగా వాళ్ళు చాల చోట్ల ఈ బాబు గురించి వెతికారని, కానీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ బాబు గృహము విడిచి రెండు సంవత్సరాలు అవ్వుతుందని తెలిపి చాలా సంతోషించారు. తదుపరి దుర్గని వాళ్ళ తల్లి ని బాలల సంక్షేమ కమిటీలో ప్రొడ్యూస్ చేయటం జరిగింది. జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారి తల్లి తోను, దుర్గ తో మాట్లాడిన అనంతరం, తల్లి కి ఈ బాబును బుధవారం అప్పగించారు. ఈ కార్యక్రములో యన్టీఆర్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్పర్సన్ కె సువార్త, సీడబ్ల్యూసీ మెంబెర్స్, నవజీవన్ బాల భవన్ ఓపెన్ షెల్టర్ ఇంచార్జి సిహెచ్. ప్రసన్న కుమారి, ఫీల్డ్ స్టాఫ్ యఫ్. మమత, వారి తల్లి పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ ల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



చింతలపూడి ఏప్రిల్ 30, మనం ప్రతినిధిఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల పై జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర గారి పర్యవేక్షణలో చింతలపూడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో "మిత్రమా బెట్టింగ్ లు అంటే అప్పులు, అబద్ధాలు, అరెస్టులు" అనే శీర్షికతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన చింతలపూడి ఇన్స్పెక్టర్ చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్, చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బెట్టింగ్ వ్యసనం ఎలా వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోందో అనే విషయాలపై వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు."బెట్టింగ్ చేస్తే ఓడేది మన జీవితమే" అనే సందేశంతో యువతలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశారు.బెట్టింగ్ కు బానిసలవుతున్న వారిని గుర్తించి వారికి మానసిక మద్దతు, సలహాలు అందించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని తెలియ చేసినారు.ప్రజలు గోప్యంగా సమాచారం అందించాలంటే డయల్ 112 కు లేదా జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100 ను ఉపయోగించ వచ్చని సూచించారు.చట్ట విరుద్ధంగా బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లలో పాల్గొన వద్దని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు."బెట్టింగ్ అనేది ఒక వ్యసనమే కాదు %-% అది జీవితాల్ని నాశనం చేసే సామర్థ్యం కలిగిన శత్రువు. ఇది అప్పులకు, మోసాలకు, చివరికి అరెస్టులకు దారి తీస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ మానసిక వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ముందడుగు వేయాలి అని,పోలీసు శాఖ ప్రజల భద్రతకే కాదు %-% మార్గదర్శకత్వానికీ మరియు నిబంధనల ఆచరణ కు చింతలపూడి పోలీస్ అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఇన్స్పెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చినారు

## పూర్వ విద్యార్థుల చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ





మైలవరం ఏప్రిల్ 30 మనం న్యూస్:స్థానిక మండలం వెల్వడం గ్రామంలో లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద అక్షయ తృతీయ పండగను పురస్కరించుకొని ఉదయం 10గంటల నుండి సుమారు 1000 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. స్వర్గీయ వేమిరెడ్డి వెంకట రెడ్డి జ్ఞాపకార్థం వారిమేనల్లుడు గుర్రాల వెంకట కోటేశ్వర రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దాత గుర్రాల వెంకట కోటేశ్వర రెడ్డి మరియు లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి(యు ఎస్ ఎ) విచ్చేసి మజ్జిగ పంపిణీ ని గావించారు. ఈ సందర్భంగా కోటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. పుల్లా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన గుర్రాల వెంకట కోటేశ్వర రెడ్డి ని గూడూరు నాగి రెడ్డి అభినందించారు. గ్రామస్తులు దావులూరి అప్పారావు, చుట్టుకుదుళ్ల శ్రీనివాసరావు, సంఘం తరుపున తాళ్లూరి మురళి, అంబటికేశవ రావు, ఆనం వెంకటేశ్వర రావు, వేముల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయం ను ప్రారంభించిన జోనల్ మేనేజర్ కె.ధారాసింగ్ నాయక్



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 మనం న్యూస్జగ్గయ్యపేట పట్టణంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయాన్ని జోనల్ హెడ్. కె దారాసింగ్ నాయక్ బుధవారం ప్రారంభించారు.జగ్గయ్యపేట పట్టణం విజయవాడ రోడ్డు లో గల ప్రజలకు నిరంతరం నగదు లావాదేవీలు అందిస్తున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు నూతన కార్యాలయంలోకి మార్చడం జరిగిందని జగ్గయ్యపేట బ్రాంచ్ మేనేజర్ బి శ్రీరాములు తెలిపారు.నూతనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయమును ను ప్రముఖ న్యాయవాది జగన్నాథరావు భవనంలోకి మార్చి నూతనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ హెడ్ కె ధారాసింగ్ నాయక్ పాల్గొని నూతన భవనాని ప్రారంభించి లావాదేవీలను ప్రారంభించారు.అనంతరం బ్యాంకు కస్టమర్లతో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో ప్రజల నగదు లావాదేవీలు అందరికీ అందుబాటులో బ్యాంకు సేవలు అందించడానికి బ్యాంకు ను సులభతరం చేయడం జరుగుతుందని వారు అన్నారు.జగ్గయ్యపేటలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా బంగారం నగలు పై రుణాలు పంట రుణాలు హౌస్ లోన్స్ తదితర అన్ని సేవలను అందిస్తున్నామని బ్యాంకుసేవలను ప్రజలందరు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ రిజినల్ హెడ్ పి.సతీష్ బాబు,జగ్గయ్యపేట బ్రాంచ్ హెడ్ బి శ్రీరాములు,ఆఫీసు సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 మనం న్యూస్ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ శతొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో మొత్తం 176 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో జనరల్ విభాగంలో 170 మందికి, కంటి వైద్యం విభాగంలో 157 మందికి, మరియు బ్లడ్ టెస్ట్, షుగర్, బిపి టెస్ట్ లు జరిపి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. కంటి పరీక్షల విభాగంలో 68 మందికి కళ్ళజోడులు అవసరము అవ్వగా వారికి త్వరలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోడులు ఇవ్వటం జరుగుతుందని, అలాగే కంటి పరీక్షలలో 51 మందికి శుక్లముల ఆపరేషన్లు, 8 మందికి పొరలు ఆపరేషన్ అవసరం అయినట్లు గుర్తించడం జరిగింది. వారికి త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే ఆపరేషన్ చేయించగలమని జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు తెలిపినారు, ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, గుత్తా నాగేశ్వరరావు, గనపనేని పిచ్చయ్య చౌదరి సర్పంచ్ అంబోజీ జాను, గంగవరపు వెంకటేశ్వరరావు, కళ్యాణం భాస్కరరావు, అత్తులూరి కృష్ణ, బట్టు వెంకయ్య ,ఎర్రమల్లెలు, బంధం నాగేశ్వరరావు ఫౌండేషన్ తరపున లింగాల, గౌరవరం గ్రామాల నుండి జయప్రద ఫౌండేషన్ తరపున వచ్చిన స్వచ్ఛంద సేవా కార్యకర్తలు సేవలు అందించినారు.

## వినాయక స్వామి దేవాలయానికి శంకుస్థాపన



పోలవరం,ఏప్రిల్ 30 (మనం న్యూస్): మండలంలోని స్థానిక పాత నూతన గూడెం లో వినాయక స్వామి దేవాలయాన్ని బుధవారం నాడు సీనియర్ సిటిజన్, మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్లేపల్లి సూర్యనారాయణ,సత్య నారాయణమ్మ దంపతులు, శంకుస్థాపన చేశారు.అనంతరం ఆలయ అర్చకులు శేఖర్, కృష్ణమూర్తి మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గ్రామ కమిటీ సభ్యులు జల్లేపల్లి.బ్రహ్మయ్య, జల్లేపల్లి.రాంబాబు, తైలం.సత్యనారాయణ, తిరుమలశెట్టి.రాంబాబు, జల్లేపల్లి.వెంకటేశ్వరరావు, సిద్ద.కృష్ణమూర్తి, చిలక.రాంబాబు, తాపీ మేస్త్రి సిద్దన. నాగు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి హెచ్ సి వద్ద సి హెచ్ వో ల ఆందోళన



మైలవరం ఏప్రిల్ 30 మనం న్యూస్:స్థానిక మండలంలో చంద్రాల గ్రామ కమ్యూనిటీ హెల్త్ అధికారుల(సి హెచ్ ఓ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చంద్రాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ / కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు సమ్మె చేస్తున్నామన్నారు. సీహెచ్వోలుగా ఆరేళ్లు పూర్తిచేసుకున్న వారిని రెగ్యులర్ చేయడం, జాతీయ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23% వేతన పెంపుదల అమలుచేయడం, నిర్దిష్టమైన జాబ్చార్ట్, పెండింగ్లో ఉన్న హెచ్ డెబ్యుసి అద్దె మరియు కరెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ఉన్నా ఎమర్జెన్సీలో సేవల్లో మాత్రం అందుబాటులో ఉంటామని తెలిపారు.చంద్రాల పి హెచ్ సి వద్ద ఆందోళన చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## అధికారుల తో ఎంపీడీవో సమీక్ష సమావేశం పిఎం సభకు తరలింపు పై అధికారులతో సమీక్ష



ఆగిరిపల్లి, ఏప్రిల్ 30 (మనం న్యూస్)బీ మే 2వ తేదీన అమరావతిలో జరుగనున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు ఆగిరిపల్లి మండలం నుండి ప్రజల తరలింపు పై అధికారులతో ఎం.డి.ఓ ఆనంద్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల నుండి ప్రజల తరలింపు పై సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎం.డి.ఓ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక బస్సును ప్రజల కోసం కేటాయిస్తున్నామన్నారు. ఆగిరిపల్లి, ఈదర గ్రామ పంచాయతీలు మేజర్ పంచాయతీలు కావడంతో ఆగిరిపల్లి కి రెండు, ఈదురకు ఒక బస్సును అదనంగా కేటాయిస్తున్నామన్నారు. సభ షెడ్యూల్ కార్యక్రమాన్ని అధికారులు తెలియపరిచామని, సంబంధిత అధికారులు గ్రామ పంచాయతీలలోనీ ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఏ.పీ.వో ,ఏ.పీ.ఎం, వ్యవసాయ శాఖ ఏవో పాల్గొన్నారు.

మనం

గురువారం 01 - 05 - 2025

## సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకున్న జ్యోతుల నెహ్రూ కుటుంబం.



జగ్గంపేట,/ సింహాచలం, ఏప్రిల్ 30: మనంన్యూస్. సింహాచలం సింహగిరిపై కొలువైనవరహా లక్ష్మీ నరసింహస్వామి నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా సింహగిరికి తరలి వచ్చారు. వేకువజామున జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ తన కుటుంబంతో కలిసి స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించి వేద ఆశీర్వాదం పొందారు. అప్పన్న చందనోత్సవ సందర్భంగా తెల్లవారుజామున ఒంటిగంటకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో తీసేశారు.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు మొదటిగా నిజరూప దర్శనం కల్పించగా.. వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ తరపునక కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రోటోకాల్, అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ సతీమణి శ్రీమతి మణిమ్మ, కోడలు లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ, వియ్యపురాలు చెక్కపల్లి అన్నపూర్ణ, అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము, బూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావు ఫౌండేషన్ ద్వారా సిమెంట్ బస్తాలు అందజేత



పాలకొల్లు, ఏప్రిల్ 30,మనం ప్రతినిధి:ఎలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో ఎన్నికల సమయంలో పాలకొల్లు శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న నిమ్మల రామానాయుడు ఇంటింటి ప్రచారంలో తిరుగుతుండగా పెనుమర్తి వెంకటేశ్వరరావు ఇంటి నిర్మాణం నిమిత్తం సహాయం కోరగా సిమెంట్ బస్తాలు నేడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు బోనం నాని, మామిడిశెట్టి పెద్దిరాజు,పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేదే సీపీఎం.

**సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్.**



ఉండి ఏప్రిల్ 30 (మనం న్యూస్ )నిరంతరం ప్రజల పక్షాన, ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే సిపిఎం పోరాడుతుందని, ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం సిపిఎంకు లేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .ప్రజల్లో గుర్తింపు ఉన్న పార్టీకి ఇంకా గుర్తింపు ఏంటన్నారు. చరిత్రలో ఎన్నో పార్టీలు స్థాపించబడి, మరెన్నో పార్టీలు కనుమరుగయ్యాయని కానీ కమ్యూనిస్టు పార్టీల్లో సిపిఎంకు ఒక ఘనమైన చరిత్ర ఉన్నదని, శతాబ్దాలు దాటుతున్నా సిపిఎం ఉనికి దేశంలోనే ప్రతిభంభిస్తుందని చెప్పారు. సమాజాభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే అని అన్నారు. సిపిఎం ప్రాంతీయ పార్టీ కాదని దేశవ్యాప్తంగా ఉండే ఒక జాతీయ పార్టీ అని తెలుసుకోవాలన్నారు. సిపిఎంలో నాయకుడి వెంట తిరిగే కార్యకర్తలు ఉండరని, కార్యకర్తే నాయకుడై ప్రజా సమస్యలపై పోరాడుతారన్నారు. సిపిఎం ఎప్పుడు వ్యక్తుల పట్ల వ్యక్తిగతంగా విమర్శలు చేయదని, ప్రభుత్వాలు, వారి విధానాలను మాత్రమే ప్రశ్నిస్తుందని గుర్తు చేశారు. ఉండి ఎమ్మెల్యేగా ఉన్న రఘురామకృష్ణం రాజుని ఆనాడు వైసిపి ప్రభుత్వం కస్టోడియల్ టార్చర్ పెట్టినప్పుడు సిపిఎం ఖండించిందని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిలదీసిన చరిత్ర కూడా సిపిఎంకు ఉందన్నారు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలపై కూడా ఖండించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అలాంటి సిపిఎం పట్ల చరిత్ర తెలుసుకోకుండా ఆరోపించడం సబబు కాదన్నారు. తాము ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని అంటున్నామని, నియోజకవర్గంలో ప్రజలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఎలా ఇళ్ళను కూల్చుతారని మాత్రమే ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటైతే ఆ పార్టీలోనే ఉన్న ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చేసేది టీడీపీ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయని అది గుర్తించాలన్నారు. గతంలో ఇదే నియోజకవర్గంలో టీడీపీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు ఏ.ఎస్.ఆర్.నగర్ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేశారే తప్ప పేదల ఇల్లు కూల్చలేదన్నారు. కాబట్టి టీడీపీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, గ్రామాల మధ్య చీలికలు తెచ్చేలా ఉన్న ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వైఖరిని టీడీపీ గ్రామ నేతలు సమర్థించడాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అభివృద్ధి పేరుతో పేదల ఇల్లు కూల్చవద్దని, ప్రత్యామ్నాయం చూపి పక్కా ఇల్లు కట్టించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రజాలికుడు,రచయిత, మ్యాజిక్ స్టార్ కళారత్న డాక్టర్ బోస్ కు ఘన సత్కారం



పాలకొల్లు, ఏప్రిల్ 30,మనం ప్రతినిధి భీమవరం పట్టణానికి చెందిన ప్రఖ్యాతఇంద్రజాలికుడు,రచయిత, మ్యాజిక్ స్టార్ " కళారత్న డాక్టర్ బోస్లి " శిష్య బృందం చే ఇంద్రజాల ప్రదర్శనలు ఏర్పాటు చేసిన హరివిల్లు సాంస్కృతిక సంస్థలి కళారత్న డాక్టర్ బోస్"ను ఘనంగా సన్మానించింది. స్థానిక లయన్స్ క్లబ్ కాంప్లెక్స్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన అభినందన సభకు హరివిల్లు వ్యవస్థాపక అధ్యక్షులు వంగా నరసింహారావు అధ్యక్ష వహించగా, ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టివెంకటరత్న స్వాగతంపలికారు.ముఖ్యఅతిథి గా జనవిజ్ఞావేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, కార్యదర్శి జె. రామలక్ష్మణ్లి ,కొబ్బరికాయల వర్తక సంఘం అధ్యక్షులు కటారి నాగేంద్రకుమార్లి చాంబర్స్ కళాశాల సెక్రటరీ%ఁ% కరస్పాండెంట్ కనుమూరి సీతారామరాజు ,మ్యాజిక్ మాస్టర్ డాక్టర్ మధు ,వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణలి , తోలేరు కళాపరిషత్ అధ్యక్షులుచెవాకులసత్యనారాయణమూర్తిలి డాక్టర్ బోస్ ఇంద్రజాలం రంగానికి, ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడానికి మ్యాజిక్ ద్వారా ప్రజలను చైతన్యపరచి మంచి సమాజం కోసం ఎనలేని కృషి చేశారని,మ్యాజిక్ సామాన్యుడికిఅందుబాటులోకివచ్చేలా...అనేక రచనలు చేసారని,అనేక పత్రికలు నడిపి ఎందరో శిష్యులను తయారు చేసివారికి మార్గదర్శకులు గానిలిచారని,అందుకే వారికి ప్రభుత్వ,ప్రభుత్వేతర పురస్కారాలు,జాతీయ,అంతర్జాతీయస్థాయిలోబిరుదులు,సన్మానాలు పొందారని వ్యక్తులుకొనియాడారు.ఇంద్రజాల ప్రదర్శనలతో.ఆడిటోరియం కేరింతలు కొట్టింది.ఇంకా కలిదిండి కృష్ణవర్మ, పెన్మెత్స జగపతిరాజు,పప్పుల దుర్గేశ్,గంటా నాయుడు,రాయి సూరిబాబు,మండెలపెద్ద,అంబటి రాజు,శివాల రామారావు, చెవాకుల నరేష్ బాబు,చేగొండి రంగారావు, ఎల్ బి కె మూర్తి రాజు, సి వి వి సత్యనారాయణ మూర్తి, జి ఎస్ ఎన్ మూర్తి,కొల్లి నరసింహ మూర్తి,పుత్సలనాగలింగేశ్వరరావు,వంగావంశీరాజాతాతయ్య, కానూరి జి బాబు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

**– బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ కృష్ణ భగవాన్ జీ**



గాంధీనగర్ ఏప్రిల్ 30 మనం న్యూస్: రాజధాని అమరావతికి లక్ష కోట్ల అభివృద్ధి పునఃనిర్మాణం కోసం ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన అమరావతిని సందర్శించనున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ శ్రీ కృష్ణ భగవాన్ జీ అన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరపేటలో భవ్యమైన జన సమీకరణ కార్యక్రమానికి రూపకల్పన చేసేందుకు బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ కృష్ణ భగవాన్ జీ, జిల్లా కార్యదర్శి నున్న కృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దిశానిర్దేశం చేస్తూ మండల అధ్యక్షుడు లావిన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ గాయత్రి, సెక్రటరీ డివిడి ప్రసాద్, విజయ్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొని సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి పట్ల ప్రధాని మోదీ గారి మద్దతు, అమరావతిని అభివృద్ధి తలపెట్టిన సంకల్పం ఈ సమావేశానికి ప్రేరణగా నిలిచింది. ఈ ప్రజా చైతన్య సదస్సు, కేంద్ర మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి దిశగా పెనుమార్పులు తెచ్చే దిశగా నడుస్తున్నదని నాయకులు ధీమాగా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరిన్ని పథకాలు సాధిస్తా

**ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్ శిరీష**



గాంధీనగర్ ఏప్రిల్ 30 మనం న్యూస్: ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్ పోటీలలో మన దేశానికి తన ద్వార గోల్డ్ మెడల్ రావటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ బి. శిరీష వెల్లడించారు. యోగాలో వరకు పూర్తి చేశాను. వివిధ కళాశాలలో విద్యాసంస్థలో పనిచేస్తూ యోగ పోటీలో పాల్గొంటున్నానని ,యోగాలో 18 సంవత్సరాల అనుభవం ఉందని ప్రభుత్వం ప్రోత్సహిస్తే దేశానికి మరిన్ని పథకాలు సాధిస్తానని తెలిపారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అత్యుత్తమ సాంకేతికత మరియు భాగస్వామ్యాన్ని ప్రదర్శించి, కళాత్మక యోగాసన పెయిర్ ఈవెంట్‌లో గెలవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ గెలుపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని చెప్పారు.న్యూఢిల్లీలో జరిగిన 2వ ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించి మన దేశానికి బంగారు పతకం తీసుకురావటం తనకు ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. శిరీష యోగ అకాడమీ స్థాపించి పేద మధ్యతరగతులకు ఉచిత యోగా శిక్షణ ఇచ్చి వారి ఇంటర్నేషనల్ క్రీడాకారులుగా తయారు చేస్తానని అన్నారు.యోగ స్పోర్ట్స్ ఆసియా అంతటా ఉన్న ప్రతిభావంతులైన యోగులను ఒకచోట చేర్చిందని, ఈ స్పోర్ట్స్ లో అసాధారణ నైపుణ్యం మరియు అంకితభావాన్ని ప్రదర్శించడం పల్లె మన దేశానికి గోల్డ్ మెడల్ వచ్చిందన్నారు. ఏపీ తరపున భారత జట్టుకు వైస్ కెప్టెన్ గా ఎన్నిక అవడం చాలా ఆనందంగా ఉందని ,ఈ ఛాంపియన్‌షిప్‌కు నా ప్రయాణం కృషి, పట్టుదల, యోగా పట్ల మక్కువతో ముందుకు సాగిందన్నారు. మద్దతు ఇచ్చిన కుటుంబ సభ్యులు బాల%శీ% సుబ్బారావు, గురువులు బి.సత్యనారాయణ రాజు, జి. సీతారామయ్య , ఎంమ్ .అంకమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం, దాని ప్రయోజనాలు, సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రచారం చేయడం కొనసాగిస్తాన్నారు.

## నా స్థలమును నాకు ఇప్పించండి

**– షేక్ జలీల్**



గాంధీనగర్ ఏప్రిల్ 30 మనం న్యూస్:తన స్థలమును తనకు ఇప్పించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ జలీల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన గాంధీనగర్ ప్రెస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా నల్లపాడు లో తనకు 250 చదరపు గజాల స్థలం ఉందని అందులో 70 చ.గ లో రూములు, 150 చ.గ లలో ఖాళీ స్థలం తన స్వాధీనంలో ఉందని తెలిపారు. తనకు అవసరం అయ్యి 2016 సంవత్సరంలో గుంటూరు జిల్లా పరిషత్ సీఈఓ దగ్గర తన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇచ్చి కొంత డబ్బు రొక్కముగా తీసుకున్నానని అన్నారు. అందుకు అగ్రిమెంట్ కూడా చేసుకున్నామని తెలిపారు. డబ్బు ఇచ్చేసి తన ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకుందామని వెళితే తనను బెదిరించారని వాపోయారు. అంతేకాకుండా తనమీద అక్రమ కేసులు బనాయించి తన కుటుంబాన్ని చంపుతానంటూ బెదిరించారని చెప్పారు.కావున నల్లపాడు పోలీసులు నిజ నిజాలు తెలుసుకుని తన స్థలమును తనకు ఇప్పించవలసినదిగా ఆయన కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సయ్యద్, మైనార్టీ ఇంచార్జ్ అసరుద్దీన్, గుర్రం రామారావు, ఎస్ కే జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## విరామ బైబుల్ పాఠశాల ముగింపు

**హనుమాన్ జంక్షన్ లో శాంతి యాత్ర**



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 30 మనం న్యూస్‌హనుమాన్ జంక్షన్ ఇందిరానగర్ బేతేలు ప్రార్థన మందిరం లో 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు విరామ బైబుల్ పాఠశాల నిర్వహించారు.ఆటలు పాటల రూపంలో నీతి వాక్యాలను విద్యార్థులకు బోధించారు.వేసవి సెలవుల్లో చిన్నారుల కోసం నిర్వహించిన ఈ పాఠశాల లో చిన్నవయసు నుండి తల్లిదండ్రుల పట్ల, సమాజం పట్ల మంచి ప్రవర్తన కలిగి విధేయత చూపాలని మంచి మార్గంలో ముందుకు నడవాలని బోధించారు. మంచి మార్గంలో పయనించి మార్గదర్శకులు కావాలని సన్మార్గంలో నడుచుకోవాలని దైవ సేవకులు,స%శీ%ఘపెద్దలు పాస్టర్ ప్రసన్న కుమార్, ప్రకాష్ ,సత్యన్నారాయణ, జోసఫ్,సాంబయ్య, కరుణాకర్ ,నతానియెల్ బైబుల్ లోని వాక్యాలు పాటల ద్వారా నేటి సమాజంలో ఆధ్యాత్మికం, మంచి,మానవత్వం,నీతి , నిజాయితీ కలిగి ఉండాలని బోధించారు. 500 మంది విద్యార్థులు వారం రోజుల పాటు ఈ పాఠశాలలోకోర్స్ ను అభ్యసించారు. విరామ బైబుల్ పాటశాల 2025 ముగింపు సందర్భంగా చివరి రోజు బుదవారం ఇందిరానగర్ ప్రార్థనా మందిరం నుండి రంగా బొమ్మ మీదుగా హనుమాన్ జంక్షన్ ప్రధాన రహదారుల్లో శాంతి యాత్ర నిర్వహించి మానవహారం ఏర్పాటుచేశారు. నిర్వహించారు.

## శాశ్వత ఉద్యోగులుగా గుర్తించండి




వీరులపాడు 30 ఏప్రిల్ మనం న్యూస్ వైద్య ఆరోగ్యశాఖలో ఎన్ హెచ్ ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో విలేజ్ హెల్త్ క్లినికల్ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు సిహెచ్ఓలు ఆందోళన బాట పట్టారు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీరులపాడు అల్లూరు పి హెచ్ సి ఎదురుగా నిరసన కార్యక్రమాలు తెలిపారు 2019 మార్చి నెల నుంచి విధులు నిర్వహిస్తున్న తమను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు రెండేళ్లుగా నిలిపివేసిన పిఎఫ్ ను పునరుద్ధరించాలని విన్నవించారు ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్లు బదిలీలు అమలు చేయాలని కోరారు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన ఉధృతం చేస్తున్నామని సమ్మెకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ ఒ శృతి నాగరాజు సాయి కృష్ణ ప్రసన్న విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## త్రీ వెల్ సైఫాన్ నిర్మాణానికి శంకుస్థాపన

**లొల్ల గ్రామం వద్ద త్రీ వెల్ సైఫాన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు.**





ఆత్రేయపురం ఏప్రిల్ 30 మనం న్యూస్. ముంపు సమయాల్లో రైతుల వెతలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామం వద్ద సైఫాన్ అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. దేనికి సంబంధించి స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ నిధుల నుండి 2 కోట్ల 34 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేయనున్న ఈ పనులు లొల్ల, వాడపల్లి, ర్యాలీ గ్రామాల మీదుగా జరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సైఫాన్ అభివృద్ధి పరచడం వల్ల రైతులకు మేలు జరగనుండటంతో ఆ గ్రామాల రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి కిట్టి మహిళచే సామూహిక కుంకుమ పూజ



కాట్రేనికోన ఏప్రిల్ 30 మనం న్యూస్ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారికిఅక్షయ తృతీయ పండుగ సందర్భంగా వాసవి కిట్టి టీం మహిళలచే, కాట్రేనికోన శక్తి స్వరూపిణి గ్రామదేవత శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. అక్షయ తృతీయ పూట శీతల పానీయం దానం చేయడం చాలా పుణ్యప్రదం అనే సంకల్పంతో వాసవి కిట్టి టీం మహిళలు శ్రీ మావుళ్ళమ్మ తల్లి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆణి విళ్ళ వెంకట్రమణ సేవా ట్రస్ట్ తరఫున ఏర్పాటు చేసిన చలివేంద్ర కార్యక్రమంలో భాగంగా దాహార్తులకు మజ్జిగ నివ్వడం జరిగింది.గ్రామ శ్రేయస్సు కొరకు మహిళలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఫణికాంత్ శాస్త్రి,, ప్రధాన ఆశాది మందపల్లి మహేష్, వీర పండు, అధ్యక్షులు సాయిబాబా, రామకృష్ణ పరమహంస తదితరులు పాల్గొన్నారు.ప్రతిరోజు కూడా దాతల సహాయ సహకారాలతోటి చలివేంద్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మే ఆరో తారీకు మంగళవారం నాడు శ్రీ మావుళ్ళమ్మ తల్లి తీర్థ మహోత్సవం జరుగుతుందని ఆనివిళ్ల సాయిబాబా తెలిపారు

## ఆక్వాక్రాఫ్ హాలిడే దిశగా ఆక్వా రైతాంగం

**వందల ఎకరాల్లో స్వచ్ఛందంగా క్రాప్ హాలిడే ప్రకటన**




,పాలకొల్లు, ఏప్రిల్ 30,మనం ప్రతినిధి :ఆక్వా క్రాప్ హాలిడేస్ గా ఆక్వా రైతాంగం అడుగులు వేస్తోంది. ఇప్పటికే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా సాగు విరామం దిశగా వందలాది ఎకరాల్లో క్రాప్ హాలిడే కు ఆక్వా రైతంగం చర్యలు తీసుకుంటున్నారు. రొయ్యలు గిట్టుబాటు ధర ప్రాసెసింగ్ ప్లాంట్లు ప్రాసెసింగ్ యజమానులు ఇవ్వకుండా రైతులను మోసగిస్తున్నారని, రొయ్యల మేత ధరలు అత్యధికంగా పెంచి విక్రయిస్తున్నారని, నాణ్యమైన సీడ్ అందించడం లేదని అందుకు ప్రభుత్వం కూడా సహకారం అందించడం లేదని నిరసిస్తూ ఇటీవల ఆక్వా రైతులంతా కలిసి రాస్తారోకో చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకు నిరసనగా ఆక్వా సాగు ప్రకటించ డా నికి రైతులు జై భారత్ శ్రీ క్షీరా రామ ఆకా రైతు సంఘం ఆధ్వర్యంలో తీర్మానించిన విషయం తెలిసిందే. ఆ సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు నేతృత్వంలో ఆక్వా సాగు విరామ అవగాహన సదస్సులు కూడా ముమ్మరంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా సంఘ నాయకులు, పాలకొల్లు మండలం కాపవరం గ్రామానికి చెందిన ఆక్వా రైతు అంగర వరప్రసాద్ కూడా తనకు చెందిన 40 ఎకరాల్లో జూలై నుంచి సెప్టెంబర్ వరకు ఆక్వా సాగు విరామం ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన చెరువు ఎండగట్టి ఓ ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేశారు. ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఆక్వా రైతులు సాగు విరామం చేపడితే కనుక ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఫీడ్, సీడ్ మూత పడటం కాకుండా యజమానులు కళ్ళు తెరవడమే కాకుండా కొట్లాది రూపాయల్లో విదేశీ మార్క ద్రవ్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోల్పోతాయని పలువురు రైతులు కూడా చెప్తున్నారు.. అప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పు తెలుసుకుని సమస్యలు పరిష్కారం కృషి చేస్తాయని ఆశిస్తున్నట్లు రైతులు తెలిపారు.

## పోడూరు గ్రామంలో వశిష్ట బ్లడ్ డోనర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.




పోడూరు ఏప్రియల్ 30 మనం న్యూస్ : పోడూరు గ్రామంలో వశిష్ట బ్లడ్ డోనర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రన్ని బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఎండలు తీవ్రంగా కాస్తుండడంతో ప్రజలు తమ దాహన్ని తీర్చుకుని సేద తీరడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కదలి మహేంద్ర, పితాని మోహన్, పత్తి కాయల మురళి,పితాని ఈశ్వర్, కృషి మరువలేనిది.అలాగే పోడూరు గ్రామంలో పెళ్లిరోజు,పుట్టినరోజు వివిధ రకాల శుభకార్యాలు చేసుకునేవారు ఎవరైనా ముందుకు వచ్చి తమ పేరు మీద ప్రజలు దాహాన్ని తీర్చడానికి సహాయం చేయవచ్చును, అయితే మొదటి రోజు చలివేంద్రం ప్రారంభం సందర్భంగా పోడూరు గ్రామ టిడిపి మైనార్టీ అధ్యక్షులు, షేక్ బావాజీ కూలింగ్ వాటర్ ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు, పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రుద్రరాజు రవిరాజు,విచ్చేసి పోడూరు గ్రామంలో ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వారిని అభినందించి తమ ఆశీస్సులను తెలియజేశారు.

## పాయకపురం ప్రభుత్వ కళాశాల లెక్చరర్ కి బెస్ట్ ఎడ్యుకేషన్ అవార్డు

**అవార్డు తో సత్కరించిన శిల్పా నాయక్**




విజయవాడ సెంట్రల్ 30 ( మనం న్యూస్ ) విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో వరల్డ్ వైడ్ ఫౌండేషన్ వారు ఇంటర్నేషనల్ సోషల్ అవార్డ్స్ సెర్మనీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఎంపిక చేసి సర్టిఫికెట్స్, మెడల్స్, ట్రోఫీలను అందచేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజర్ ప్రతిఖ్యా బహదూర్ అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలనుండి ఎంపిక చేసిన ఇరవై మందికి గౌరవ డాక్టరేట్స్ ను ప్రధానం చేశారు. ముప్పై మందిని అవార్డు లు సర్టిఫికెట్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా విజయవాడ పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పామర్తి లీలావతిని ' బెస్ట్ ఎడ్యుకేషనల్ అవార్డ్' కు ఎంపిక చేసి అవార్డు, మెడల్, సర్టిఫికెట్ తో సత్కరించారు. 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్స్ మరియు పీ హెచ్ డీ పూర్తి చేయడం అరుదైన విషయమని ముఖ్య అతిధి ప్రొఫెసర్ శిల్పా నాయక్ డాక్టర్ లీలావతిని అభినందించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రొఫెసర్. జాకియా అత్తర్ సిద్ధిఖీ, ప్రొఫెసర్ శిల్పా నాయక్, ప్రొఫెసర్ అసఫ్ అజీజ్ ఖిర్మానీ, హిందీ కవి డాక్టర్. మీన్ కేతన్ దాస్ లు హాజరై బహుమతి ప్రదానం చేసి విజేతలను అభినందించారు

## మే 2న భారత ప్రధాన మంత్రి పాల్గొనే రాజధాని పునఃనిర్మాణ పనుల కార్యక్రమ సభను సమిష్టిగా జయప్రదం చేద్దాం



ఏలూరు,ఏప్రిల్ 30,మనం బ్యూరో :మే 2న . భారత ప్రధాన మంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో మే 2న గౌ. ప్రదాని నరేంద్రమోది పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. రవాణా, త్రాగునీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభా వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి 300 బస్సుల్లో 13,250 మంది తరలి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా మంచినీరు, వైద్య సదుపాయం, ఆహారం అందించడంతో పాటు రాక పోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమయానికల్లా బస్సులను సిద్ధం చేయాలని ఉప రవాణా కమీషనర్ ను ఆదేశించారు. ప3తి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రధాని పర్యటనకు ప్రజలను తీసుకువెళ్లి తిరిగి తీసుకొచ్చేవరకు మోనాటరింగ్ చేసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలను ఆయా బస్సుల్లో పంపేందుకు విధులను కేటాయించిన ప్రతిఒక్క అధికారి, సిబ్బంది, బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు.

మనం

గురువారం 01 - 05 - 2025

## వింజరం వి.ఆర్వో కు పదవీ విరమణ సన్నానం




కుక్కునూరు, ఏప్రిల్ 30 ( మనం న్యూస్) మండలంలోని వింజరం పంచాయతీ నందు వీ.ఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్ వెంకటేశ్వరరావు పదవీ విరమణ వేడుకలు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కె.రమేశ్ బాబు మాట్లాడుతూ.. ఎనిమిది నెలలుగా తోటి అధికారులకు, ప్రజలకు వీఆర్వోగా అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.అనంతరం స్థానిక కూటమి నాయకులుపూలమాలలు, శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.వి ఆర్ వో వెంకటేశ్వరావు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారనిన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతార ని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ హెూదా అధి కారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు స్థానిక టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, నాయకులు కోటగిరి, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, ముప్పాల శివయ్య, పులి శ్రీను, గోళ్లమూడి శ్రీను,కరేటి అప్పారావు, గంజి శ్రీను జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, వెంకన్నబాబు సీపీఎం నాయకులు యర్రంశెట్టి నాగేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్





రావులపాలెం ఏప్రిల్ 30 మనం న్యూస్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధిగా నియమింపబడిన తరువాత తొలిసారిగా జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కప్పల శ్రీధర్ సోమవారం తాడేపల్లి లో పార్టీ సెంట్రల్ ఆఫీస్ వద్ద జరిగిన రాష్ట్రవ్యాప్త జిల్లా అధికారి ప్రతినిధుల వర్క్ షాప్ లో పాల్గొని బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో హైదరాబాదులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకం పట్ల అయన చూపిన చొరవకు, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గి రెడ్డి మాట్లాడుతూ మీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని, 2029 లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అందుకు తన సహాయ సహకారాలు పూర్తి తోడ్పాటు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి దేవిద్రాజు కొత్తపేట ఎంపీపీ మార్గాన్ని గంగాధర్, కర్రీ నాగిరెడ్డి, ముసునూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వింజరం వి.ఆర్వో కు పదవీ విరమణ సన్మానం.




కుక్కునూరు, ఏప్రిల్ 30 ( మనం న్యూస్) మండలంలోని వింజరం పంచాయతీ నందు వీ.ఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్ వెంకటేశ్వరరావు పదవీ విరమణ వేడుకలు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కె.రమేశ్ బాబు మాట్లాడుతూ.. ఎనిమిది నెలలుగా తోటి అధికారులకు, ప్రజలకు వీఆర్వోగా అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.అనంతరం స్థానిక కూటమి నాయకులుపూలమాలలు, శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.వి ఆర్ వో వెంకటేశ్వరావు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారనిన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతార ని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ హెూదా అధి కారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు స్థానిక టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, నాయకులు కోటగిరి, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, ముప్పాల శివయ్య, పులి శ్రీను, గోళ్లమూడి శ్రీను,కరేటి అప్పారావు, గంజి శ్రీను జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, వెంకన్నబాబు సీపీఎం నాయకులు యర్రంశెట్టి నాగేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సమాచార కేంద్రం ఏ డి సుభాషిణి పదవీ విరమణ వేడుకలు



రాజమండ్రి ఏప్రిల్ 30 మనం బ్యూరో1989 లో సమాచార శాఖలో జాయిన్ అయి సుమారు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి సహాయ సంచాలకులు గా కొత్తూరు సుభాషిణి బుధవారం పదవీ విరమణ చెయ్యడం జరిగింది. సమాచార శాఖలో వివిధ పదవుల్లో పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా యం. లక్ష్మణా చార్యులు రాష్ట్ర సమాచార కేంద్రం ఇంచార్జీ సహాయ సంచాలకులు గా పదవీ బాధ్యతల్ని స్వీకరించడం జరిగింది. పదవీ విరమణ చేసే సమయంలో తమ కుటుంబ సభ్యుల మనోభావాలు వ్యక్తం చెయ్యడం జీవితకాలం గుర్తించే గొప్ప అనుభూతిని కలిగించిందని పదవీ విరమణ చేసిన కే. సుభాషిణి పేర్కొన్నారు. ఎంతో అప్యాయతతో పదవీ విరమణ చెయ్యడం పట్ల కృతజ్ఞతలు తెలియ చేశారు.సహాయ సంచాలకులు గా అదనపు బాధ్యతలను స్వీకరించిన డివిజనల్ పౌర సంబంధాల అధికారి యం. లక్ష్మణా చార్యులు కు పలువురు అభినందనలు తెలియ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా పదవీ విరమణ కాలం పూర్తి ఆయురారోగ్యాలతో విలసిల్లాలని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఏ డి ఎమ్. లక్ష్మణా చార్యులు , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సీహెచ్. శ్రీనివాస్, సమాచార శాఖ లైబ్రేరియన్ యూ. శేఖర్, సిబ్బంది కే. శాంత కుమారి , సిహెచ్ రామక్రిష్ణ, కె. స్వామి శేఖర్, పి. వెంకటేశ్వర రావు, జయరాజు,. బి వి రమణ, నాగిరెడ్డి, వర్మ, బుల్లియమ్మ, జానీ, దుర్గా రావు, ప్రేమ్ చంద్, సుభాషిణి కుటుంబ సభ్యులు నన్నయ్య స్టాండింగ్ కమిటీ సభ్యులు గద్దె కోటినాగులు, సైనీ, మిస్సి, డానియల్, పుష్ప లత, విజయ్ కుమార్ , చంద్ర కాంత్ , ఆనంద్ , తదితరులు హాజరై అభినందనలు తెలియ చేశారు. పదవీ విరమణ కాలం ఆనందం, ఆరోగ్యం తో జరగాలని అభిలాష వ్యక్తం చేశారు

## పోలవరం నిర్వాసితులకు తీరని అన్యాయం

### గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.






వేలేరుపాడు. ఏప్రిల్30(మనం న్యూస్)పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. మండలంలోని మల్లారంలో సీపీఐ 17వ మండల మహాసభను రామవరం సర్పంచ్, ఉప సర్పంచ్ పిట్టా ప్రసాద్, కంగాల రమాదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వనజ మాట్లాడుతూ ముందుగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహాల్గాంలో జరిగిన దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి తగు సహాయం అందించాలన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ప్యాకేజీకి అనర్హులుగా పేర్కొన్న 4,500 కుటుంబాల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి న్యాయం చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల విషయంలో మానవతాదృక్పథంతో ఆలోచించి న్యాయం చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలను ఆదుకోవాలన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు మరమత్తులు చేపట్టడం వలన సుమారు 15 వేల ఎకరాల భూమికి నీరు అందుతుందని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జీవో నెంబర్ 3 ను అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని పాలన సాగిస్తున్నారన్నారు. కోకోలలుగా ఉన్న సమస్యలను గాలికి వదిలేసి మత విద్వేషాలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయటానికి ముందుంటున్నారని పాలకులను దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక విలవిలలాడిపోతున్నారని ముందుగా వారిని ఆదుకోవాలన్నారు. భారతదేశంలో పౌష్టికాహారం లోపంతో రక్తహీనత ఏర్పడి లక్షల మంది పిల్లలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సరైన ఆహారం అందచేయాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్న దేశ ప్రజలను విభజించి పాలించాలని ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. అందరూ ఐక్యతతో పోరాటాలు సాగించి పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ముంపులేని గ్రామాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఆయా సమస్యలు పరిష్కరించే వరకు కార్యకర్తలు పోరాటాలు చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, వేలేరుపాడు జంగారెడ్డిగూడెం కుకునూరు మండలాల కార్యదర్శులు బాడిశ రాము, జెవి రమణారాజు మైసాక్షి వెంకటాచారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర మధు, స్థానిక నాయకులు బంధం అర్జున్, మడివి కామయ్య, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, కరటం సీతామహాలక్ష్మి, సోడే చిన్నమ్మ, కరక ముత్యాలు, దుర్గారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ గా షేక్ హసన్ బాషా ఏకగ్రీవ ఎన్నిక





విజయవాడ ఏప్రిల్ 30 మనం బ్యూరో ఏపీలో చక్కటి హజ్ హౌస్ నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ షేక్. హసన్ బాషా అన్నారు. ఏపీ హజ్ కమిటి మొదటి సమావేశం, ఛైర్మన్ ఎన్నిక విజయవాడలోని హజ్ కమిటీ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా హజ్ కమిటీ నూతన ఛైర్మన్ గా ఎన్నికైన షేక్. హసన్ బాషా మాట్లాడుతూ మన రాష్ట్రం హజ్ కమిటీ లేదని, హజ్ హౌస్ లేదని, మా కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు సేవా భావంతో అత్యుత్తమ సేవలను అందిస్తామని హామి ఇచ్చారు. హజ్ కమిటీ ఛైర్మన్ గా నాకు అవకాశం ఇచ్చిన ఆ దైవానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ అందరూ బలపరచిన షేక్. హసన్ బాషాను ఏకగ్రీవంగా ఛైర్మన్ గా ఎన్నిక అవ్వడం అభినందనీయమన్నారు. మా కమిటీ ఆధ్వర్యంలో దేశంలోనే ఆదర్శ హజ్ కమిటీగా నిలపటానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. హజ్ యాత్రికుల కు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. హజ్ కమిటీ ఛైర్మన్ ఎన్నిక ఎలక్షన్ ఆఫీసర్ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ, డిప్యూటీ సెక్రటరీ ఎల్. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. మొత్తం 13 మంది సభ్యులలో, 10 మంది సభ్యులు సదరు సమావేశానికి హాజరయ్యారు. మొదట పఠాన్ ఖాదర్ అలీ ఖాన్ ఛైర్మెన్ అభ్యర్థిగా షేక్. హసన్ బాషాను ప్రతిపాదించగా, మీర్జా ఆబిద్ హుస్సేన్ బేగ్ ఆ ప్రతిపాదనను బలపర్చడం జరిగింది. దీనికి మద్దతుగా మిగిలిన సభ్యులు అందరూ తమ ఆమోదాన్ని తెలిపారు షేక్ హసన్ బాషా ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎల్. సుధాకర్ రావు ప్రకటించడం జరిగింది. అనంతరం సభ్యులు ఛైర్మన్ షేక్. హసన్ బాషాను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాదికారి ఎస్. ఎం.డి.గౌస్ పీర్, ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ఇబ్బందులు లేకుండా పీఎం పర్యటనకు ఏర్పాట్లు





### పటిష్ట సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విజయవాడ ఏప్రిల్ 30 మనం బ్యూరో ఈ నెల 2న అమరావతి రాజధాని పునః ప్రారంభ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు గౌరవ ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పటిష్ట సమన్వయంతో కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖామంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు సమావేశమై కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకునేందుకు అందుబాటులో ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు చేస్తున్న ఏర్పాట్లు, అతిథులకు వసతి, ప్రయాణ ఏర్పాట్లు తదితరాలపై సమావేశంలో చర్చించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా, మంత్రివర్గ కమిటీ సూచనలు తదితరాల ఆధారంగా చేస్తున్న పనులు ఏ దశలో ఉన్నాయో పరిశీలించారు. ఎన్‌టీఆర్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు రానున్నారని.. విజయవాడ అర్బన్ పరిధిలోని మూడు నియోజకవర్గాల నుంచి దాదాపు 20 వేలు మంది చొప్పున కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. అదేవిధంగా తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుంచి వచ్చే వివిధ రంగాలకు చెందిన వారికి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ప్రత్యేకంగా నియమించిన లైజనింగ్ అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఎక్కడికక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నోడల్ అధికారులు, ప్రోటోకాల్ లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు, హెూటల్ లైజనింగ్ అధికారులు తదితరులు ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలపై లైంగిక వేధింపులు పట్ల అవగాహన సదస్సు



రాజమండ్రి ఏప్రిల్ 30 మనం ప్రతినిధిబాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు అనే అంశంపై ఈరోజు జిల్లా విద్యశాఖ వారికి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారికి మరియు ఎన్జీవోలకు ఓరియంటేషన్ (పునాచ్చారణ) కార్యక్రమాన్ని రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి ట్రైనింగ్ పొందిన సైకాలజిస్ట్ దుర్గాప్రసాద్ హాజరయ్యి పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు వాటిని ఏ విధంగా అరికట్టాలి అనే అంశం మీద తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు మన అందరి పైన ఉందని ఆర్ బి ఎస్ కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ హరిచంద్ర ఈ సందర్భంగా వివరించారు . ఈ కార్యక్రమానికి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ కోమల , జిల్లా విద్యాశాఖ అధికారి కే. వాసుదేవరావు చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ఇంద్రజ, డైస్ మేనేజర్ సతీష్ , డైస్ సిబ్బంది మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.